ఘనంగా గంధోత్సవం

గంధోత్సవం తీసుకెళ్తున్న మైనార్టీలు

పెద్దకొత్తపల్లి, జనవరి 4: మండల కేంద్రంలో ముస్లింలు గురువారం గ్యార్వీ గంధోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీద్ దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేసి గంధంతో ర్యాలీగా వెళ్లి మహబూబ్ దర్గా వద్ద మజీద్ అధ్యక్షుడు షాలీపాషా ప్రత్యేక ప్రార్థన చేసి ఫాతియా ఇచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎం.డీ మైనోద్దీన్, నజీర్, రఫీ, ఖాజా, బాలపీర్, హుస్సేన్, రుక్కు, అలీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కోడేరు, జనవరి 4 : మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన తాళ్ల బిచ్చమ్మ గురువారం అనారోగ్య కారణంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న భగత్‌సింగ్ కాలనీ వాసులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 6,500 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మత్స్యకార్మికసంఘం గ్రామ అధ్యక్షుడు నాగరాజు, సింగిల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు, వార్డుసభ్యులు సాయిబాబు, నాయకులు వెంకటస్వామి, తాళ్ల వెంకటస్వామి, వేణుగోపాలస్వామి, బాలస్వామి, లింగస్వామి, రాఘవేంద్ర, రంగదాస్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష అందజేత

బాధితుడి ఇంటిని పరిశీలిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

అచ్చంపేటరూరల్,జనవరి4: అమ్రాబాద్ మండలం మొల్కమామిడి గ్రామానికి చెందిన వెంకటరమణ ఇళ్లు బుధవారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య సంఘం మహాసభ విద్యా కమిటీ రాష్ట్ర చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ గురువారం సంఘం నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. లక్ష అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, మహాసభ రాష్ట్ర కార్యదర్శి చంద్రకుమార్, అచ్చంపేట, అమ్రాబాద్ ఆర్యవైశ్య సంఘం నేతలు వినోద్, శ్రీధర్, నరేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

11న జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు

నాగర్‌కర్నూల్, జనవరి 4: ఈనెల 11వ తేదీన జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జెడ్పీ సీఈవో ఉషా గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. 1వ స్థాయి సంఘం నుంచి 7వ స్థాయీ సంఘం సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్య సేవలు, స్త్రీ, శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమం, నిర్మాణ పనులు, ప్రణాళిక, ఆర్థిక వ్యవహారాలపై స్థాయీ సంఘం సమావేశాల్లో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించిన వివరాలతో జిల్లా అధికారులు, సంబంధిత సభ్యులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

ముగిసిన రీజినల్‌స్థాయి ఇగ్నైట్ ఫెస్టివల్

ఇగ్నైట్ ఫెస్టివల్‌లో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు

కల్వకుర్తి, జనవరి 4 : పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి రీజినల్ ఇగ్నైట్ ఫెస్టివల్ గురువారం ముగిసింది. ఫెస్టివల్‌లో9 గిరిజన గురుకుల పాఠశాలల నుంచి 630 మంది విద్యార్థులు హాజరయ్యారు. వ్యాసరచన, ఉపన్యాస,క్విజ్, పాటలు, డ్యాన్స్‌లు తదితర పోటీలను నిర్వహించారు. ఈవెంట్‌లలో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్రస్థాయికి ఫెస్టివల్‌కు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు.

ఆర్టీసీ డిపోలో వనభోజనాలు

వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగులు

అచ్చంపేటటౌన్, జనవరి 4: అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ డిపోలో గురువారం వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ పీ.ఎం.డీ.ప్రసాద్ మాట్లాడుతూ వనభోజన కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొని ఆటాపాటలతో ఉల్లాసంగా గడిపారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఆధార్‌కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● డీఎల్‌పీవో వెంకటయ్య

అచ్చంపేట, జనవరి 4: చెంచులు ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటయ్య అన్నారు. అమ్రాబాద్, పదర మండలాల పరిధిలోని చెంచులకు మన్ననూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని చెంచుల కోసం మండలాల వారీగా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

శుక్రవారం నుంచి లింగాల మండలకేంద్రంలోని రైతువేదికలో తాత్కాలికంగా ఆధార్‌కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డు లేని చెంచు యువతీ యువకులు మహిళలు పుట్టినతేది ధ్రువపత్రం, స్థానిక ధ్రువపత్రం లేక రేషన్‌కార్డు తీసుకొని ఆధార్ కేంద్రానికి వెళ్లాలని సూచించారు.

ఆధార్‌కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

ఇంటింటికీ అయోధ్యరాముడి అక్షింతల పంపిణీ

తిలక్‌నగర్‌లో శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేస్తున్న మహిళలు

అచ్చంపేట: ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేస్తున్న సభ్యులు

కల్వకుర్తి, జనవరి 4 : అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గురువారం పట్టణంలోని తిలక్‌నగర్ కాలనీలో ఇంటింటికీ పంపిణీ చేశారు. హిందువాహిని ఆధ్వర్యంలో భజనలు, సంకీర్తనలతో కాలనీవాసులు ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. నెల 22న రామజన్మభూమి అయోధ్యలో రామ్‌లల్లాను గర్భగుడిలో ప్రతిష్ఠిస్తున్న నేపథ్యంలో ఇండ్లను శుభ్రం చేసుకుని, మామిడి ఆకులతో అలంకరించుకోవాలని నిర్వాహకులు చెప్పారు. పెద్దలతో అక్షింతలను తలపై వేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో తిలక్‌నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట, జనవరి 4: రామజన్మభూమి తీర్థట్రస్ట్ ఆధ్వర్యంలో అచ్చంపేట, మన్ననూర్‌లో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామచంద్రుడి అక్షింతలను స్థానిక సభ్యులు గడప గడపకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా రామజన్మభూమి తీర్థట్రస్ట్ సభ్యుడు సంబు వెంకటరమణ మాట్లాడుతూ ఇంటింటికీ అందజేసిన అక్షింతలను ఈ నెల 22 తలపై వేసుకోవాలని మిగిలినవి దేవుడి సన్నిధిలో ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు శ్రీనివాసులు, జయమ్మ, ప్రభావతమ్మ, చంద్రమౌళి, బాలకృష్ణ, సరస్వతి, నిరంజన్, నాగరాజు, భాను, లోకేశ్‌తదితరుల పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 4 : వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో లూయిస్ చిత్రం పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలీశ్వర్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ ఆవిష్కరించిన బ్రెయిలీ లిపి దృష్టి లోపం ఉన్నవారికి అక్షర జ్ఞానాన్ని అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటయ్య, లింగం గౌడ్, స్వామి, ఆంజనేయులు, లక్ష్మణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

అంధులకు సన్మానం

కొల్లాపూర్, జనవరి 4: అంధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని శ్రీవాణి విద్యానికేతన్‌లో అంధులను మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను గౌరవించాలని, వారిని చిన్న చూపుతో చూడరాదన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో అంధులకు ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం కింద ప్రతినెల రూ.2,500లు, రూ.500లకే గ్యాస్ సిలిండర్,గృహజ్యోతి కింద బాధిత కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో న్యాయవాది మధుసూదన్‌రావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో బ్రెయిలీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అంధులు

కొల్లాపూర్‌లో అంధులకు సన్మానిస్తున్న రంగినేని జగదీశ్వరుడు

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం

అచ్చంపేటరూరల్, జనవరి 4: ఐఎన్‌టీఎస్‌వో టాలెంట్ టెస్ట్‌లో స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారని ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. టెస్ట్‌లో 88 మంది విద్యార్థులు ప్రతిభ చాటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్రీధర్, శ్రీ విద్య, భాస్కర్‌రెడ్డి, మధు, తిరుపతయ్య, దుర్గాప్రసాద్, సుబ్రమణ్యం విద్యార్థులను అభినందించారన్నారు.

మత్స్యసంఘం జిల్లాఅధ్యక్షుడికి సన్మానం

కొల్లాపూర్, జనవరి 4: నాగర్‌కర్నూల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కొల్లాపూర్ మండలం సింగవట్నంకు చెందిన వాకిటి ఆంజనేయులును గురువారం సంఘం నాయకుడు, సింగిల్ విండో అధ్యక్షుడు పెబ్బేటి కృష్ణయ్యతో పాటు నాయకులు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ తనమీద నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సంఘం నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పిట్టల సుధాకర్, చెంది నర్సింహ, డైరెక్టర్లు జలకం అర్జున్, మద్దిలేటి, ఖాదర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఆంజనేయులును సన్మానిస్తున్న సింగిల్‌విండో చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య

నేడే మండల సర్వసభ్య సమావేశం

తాడూరు, జనవరి 4 : ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ గుర్రాల శ్రీదేవి గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

నేడు సంతోషీమాత పూజ

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 4 : జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీ అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని సంతోషిమాతకు శుక్రవారం మండల పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు గురువారం ప్రకటనలో తెలిపారు. పూజలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కటాక్షం పొందాలని కోరారు.

బ్రహ్మోత్సవాల సమీక్ష వాయిదా

కొల్లాపూర్,జనవరి 4: మండల లోని సింగవట్నం శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లపై గురువారం నిర్వహించాల్సిన సమీక్ష సమావేశం వాయిదాపడట్లు డీపీఆర్‌వో సీతారాం ప్రకటనలో తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులు,ప్రజాప్రతినిధులతో గురువారం ఆలయం ఆవరణలో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల శుక్రవారానికి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

డీఎస్పీని కలిసిన గౌడ సంఘం నాయకులు

కల్వకుర్తి రూరల్, జనవరి 4 : పట్టణంలోని డీఎస్పీ పార్థసారథిని గురువారం మండల గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దామోదర్‌గౌడ్, నరేశ్‌గౌడ్, సురేశ్‌గౌడ్, పాండుగౌడ్, జంగయ్యగౌడ్, శ్రీకాంత్‌గౌడ్,శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

డాక్టరేట్ అందుకున్న తిరుమలాపూర్‌వాసి

రవికుమార్

పెద్దకొత్తపల్లి, జనవరి 4: మండలంలోని దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వన్నోజు రవికుమార్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్‌ను సర్పంచ్ సత్యం, సీపీఐ మండల కార్య దర్శి శ్రీనివాసులు, గ్రామస్తులు అభినందించారు.

మర్రిపల్లిలో మేకపోతుల అపహరణ

చారకొండ, జనవరి 4 : మండలంలోని మర్రిపల్లిలో ఇంటి ఎదుట దొడ్డిలో ఉన్న మేకపోతులు చోరికి గురైన ఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మర్రిపల్లి గ్రామానికి చెందిన ముత్యాలుకు చెందిన కట్టేసి ఉంచిన మూడు మేకపోతులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు బాధితుడు పేర్కొన్నారు. వాటి విలువ రూ. 50వేలు ఉంటుందన్నారు. ఘటనపై బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

కొనసాగుతున్న ప్రజాపాలన

కల్వకుర్తిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్

కల్వకుర్తి, జనవరి 4 : పథకాల ఫలాల కోసం ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ అన్నారు. గురువారం 21వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని కమిషనర్ పరిశీలించారు. అర్హులైన వారు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అన్నివార్డుల్లో అభయహస్తం దరఖాస్తులను తీసుకునేందుకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సైదులు, మున్సిపల్ సిబ్బంది శ్రీధర్, నజీర్, వెంకన్న పాల్గొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

కల్వకుర్తి రూరల్, జనవరి 4 : మండలంలోని జిల్లెల, జీడిపల్లి గ్రామాల్లో గురువారం ప్రజాపాలన ఆరుగ్యారెంటీల సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగింది. జిల్లెల గ్రామంలో సర్పంచ్ జంగయ్య, తాసీల్దార్ ఇబ్రహీం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించగా జీడిపల్లిలో సర్పంచ్ కల్పన ఎంపీడీవో ఆంజనేయులులు హాజరై స్వీకరించారు. కార్యక్రమంలో ఏవో శ్రీలత, ఎంపీవో దేవేందర్ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జనవరి 4: మండలం అంకిరావుపల్లిలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో జెడ్పీటీసీ జూపల్లి భాగ్యమ్మ, ఎంపీపీ భోజ్యానాయక్, తాసీల్దార్ శ్రీకాంత్, ఎంపీటీసీ శంకర్‌నాయక్,సర్పంచ్ వెంకటస్వామి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అలాగే మాచినేనిపల్లిలో సర్పంచ్ సుజాత, ఎంపీడీవో చెన్నమ్మ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 4: మండలంలోని మారేడుమాన్‌దిన్నె, కొత్తయాపట్ల, దేదినేనిపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గౌరమ్మ పాల్గొని మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల కోసం ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం అధికారులతో కలిసి గ్రామస్తుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీవో లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ సునీత, రజిత, దేవేందర్ పాల్గొన్నారు.

కోడేరు మండలంలో..

కోడేరు, జనవరి 4: మండలంలోని జనుంపల్లి, బావాయిపల్లి, తుర్కదిన్నె గ్రామాల్లో గురువారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో బాలచంద్రసుజన్ పాల్గొని అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామస్తుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచులు కవిత, కర్రెమ్మ, లక్ష్మి, ఎంపీవో శ్రావణ్‌కుమార్, ఏవో శ్రీరామ్ పాల్గొన్నారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినపల్లి, జనవరి 4: గురువారం మండలంలోని ఉడుగులకుంట తండా, నక్కల చెరువుతండా, పెద్ద తండా, కిమ్యాతండా, కారుకొండ, కారుకొండ తండాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఎంపీవో రాములు నాయక్ దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచులు చందులాల్, పాండు నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 4 : మండలంలోని తుమ్మకుంట తండా, ఎదిరేపల్లి, హనుమాన్ తండా, ఇప్పలపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా ఎంపీడీవో కరుణశ్రీ మాట్లాడుతూ తుమ్మకుంటతండాలో 202,ఎదిరేపల్లిలో 511,హనుమాన్‌తండాలో 210,ఇప్పలపల్లిలో 461 దరకాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ మోహన్, ఎంఈవో శ్రీనివాసులు, ఎంపీవో బ్రహ్మచారి పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, జనవరి 4 : ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరుగ్యారెంటీల కోసం ప్రతిఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని జెడ్పీటీసీ కేవీఎన్ రెడ్డి కోరారు. మండలంలోని జాజాల, పోతారెడ్డిపల్లి, కోనేటిపూర్, సర్వారెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామసభలకు జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచులు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సరిత, తాసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయభాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, జనవరి 4 : ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో వెంకటేశ్ అన్నారు. గురువారం గైరాన్‌తండా, కమాల్‌పూర్‌లో దరఖాస్తులను స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈ జానకిరాంనాయక్, సర్పంచులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల,జనవరి 4: మండలంలోని శాయిన్‌పేట, చెన్నంపల్లి, బాకారం,శ్రీరంగాపూర్ తదితర గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పం చులు రవీందర్‌నాయక్,అక్కమ్మ,ఎంపీడీవో గీతాంజలి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటరూరల్, జనవరి 4: మండలంలోని హాజీపూర్,బుడ్డతండా,గుంపన్‌పల్లి, చౌటపల్లి, లక్ష్మాపూర్ (పీఎన్)చెంచుపలుగు తండాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్, తాసీల్దార్ పాండునాయక్, ఎంపీవో వెంకటయ్య దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచులు, అరుణమ్మ పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు,జనవరి 4: మండలంలోని అంబగిరి, కొండారెడ్డిపల్లి, మైలారం, నార్సయపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో దే వన్న, తాసీల్దార్ సలీమొద్దీన్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూర ప్రాంతాలకు ఉపాధి కోసం వలస వెళ్లిన వారు దరఖాస్తు చేసుకోడానికి ప్రత్యేకంగా గ్రామాలకు రావాల్సిన అవసరం లేదని బంధువులు, కుటుంబసభ్యులు దరఖాస్తు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీవో చంద్రశేఖర్, ఏఈలు సుధాకర్‌రావు. ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.